# ముగ్గురు విశ్వాస వీరులు అగ్నిమధ్య నడిచారు

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా, రాజు ఆ ముగ్గురు భక్తిగల యూదా యువకులను అగ్నిగుండంలో వేసినప్పుడు వారు ఎటువంటి విశ్వాసం మరియు ధైర్యంతో దానిని ఎదుర్కొన్నారో అదే విధంగా మా పిల్లలు కూడా రాబోయే రోజులలో శ్రమలను, చిత్రహింసను ఎదుర్కోవడానికి వారిని సిద్ధపర్చండి.

క్రింది వాటి నుండి పిల్లల వయసుకు సరిపోయే ఏ కార్యక్రమాన్నైనా ఎన్నుకోండి.

దానియేలు గ్రంథం 3వ అధ్యాయం నుండి ముగ్గురు యువకుల కథను ఎవరైనా ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయి గాని లేదా టీచర్‌గాని చదివి వినిపించాలి లేదా చెప్పాలి. ఒక విగ్రహానికి నమస్కరించడం కంటే అగ్నిలో కాలి మరణించడమే మేలని తలంచిన ధైర్యవంతులైన ముగ్గురు విశ్వాస వీరుల కథను ఈ వాక్యభాగం వివరిస్తుంది.

ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు దానియేలు 3వ అధ్యాయం నుండి జవాబులు సూచించబడ్డాయి) :*

- తన విగ్రహం ముందు ప్రజలందరు ఏం చేయాలని రాజు ఆజ్ఞాపించాడు? *(5వ వచనం చూడండి)*
- ముగ్గురు యువకులు తన ప్రతిమకు నమస్కరించలేదని తెలిసినప్పుడు అతడేం చేశాడు? *(13వ వచనం చూడండి)*
- దేవుడు ఏం చేయగల సమర్థుడని ఆ ముగ్గురు యవకులు చెప్పారు? *(17వ వచనం చూడండి)*
- ఒకవేళ దేవుడు వారిని రక్షించకపోయినా మరణించడానికి వారు సిద్ధంగా ఉన్నారా? *(18వ వచనం చూడండి)*
- ఆ యువకులను అగ్నిగుండంలో వేసిన సైనికులకు ఏం జరిగింది? *(22వ వచనం చూడండి)*
- అగ్నిగుండంలో రాజు ఎంత మందిని చూశాడు? *(25వ వచనం చూడండి)*

ఈ ముగ్గురు ధైర్యవంతులైన విశ్వాస వీరుల కథలోని ముఖ్యమైన ఘట్టాలను నాటకంగా ప్రదర్శించండి.

ఆరాధన నడిపించే ముఖ్య నాయకునితో కలిసి పిల్లలు నాటిక ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. పిల్లలతో కలిసి సమయం గడిపి నాటికను సిద్ధపర్చండి. కథలోని అంశాలన్ని ప్రదర్శించనవసరంలేదు. పెద్దపిల్లలు చిన్నపిల్లలకు సహాయ పడేలా చూడండి.

- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో వారికి జ్ఞాపకం చేయాలి.

  **నెబుకద్నెజరు రాజు :** ఒక ప్రతిమ వంటిదాన్ని అంటే బొమ్మను పట్టుకోవాలి.

  **రాజాస్థానంలో ముఖ్య అధికారి.**

- **చిన్నపిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

  **షద్రక్, మెషక్ మరియు అబెద్నెగో**

  **రాజువద్ద పనిచేసే అధికారులు** : కాగితాలను చుట్టి బూరలుగా వాడాలి.

  **సైనికులు :** ఈటెలను పట్టుకొన్నట్టుగా కర్రలను పట్టుకోవాలి.



**కథకుడు :** దానియేలు 3:1-13 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి.
తర్వాత "రాజైన నెబుద్నెజరు ఏం చెప్తున్నాడో వినండి" అనాలి.

**నెబుకద్నెజరు :** తన చేతిలోని బొమ్మను అందరికీ కనిపించేలా ఒకచోటపెట్టి "నాకు ప్రతి రూపమై ఈ ప్రతిమను అందరూ పూజించాలి. మీకు సంగీతం వినబడగానే ఈ ప్రతిమ ముందు మీరు తలవంచి నమస్కరించకపోతే మిమ్మల్ని అగ్నిగుండంలో వేయిస్తాను"

**అధికారులు మరియు ముఖ్యాధికారి :** గట్టిగా బూరలు ఊది ప్రతిమ ముందు తలవంచి నమస్కరిస్తారు.

**షద్రక్, మెషక్, అబెద్నగో :** ప్రతిమ ముందు నుండి నడిచి వెళ్తారు కాని దానికి నమస్కరించరు.

**సైనికులు :** బూర శబ్దం ఆగిపోయేంత వరకు ప్రతిమకు సాష్టాంగ నమస్కారం చేస్తూనే ఉంటారు.

**అధికారులు :** బూరలూదడం ఆపి రాజు దగ్గరికి వెళ్తారు.

**ముఖ్యాధికారి :** మహారాజా, మీ అధికారులలో ముగ్గురు ప్రతిమకు నమస్కరించడానికి తిరస్కరిస్తున్నారు.

**రాజు :** కోపంగా, సైనికులారా, ఆ ద్రోహులను వెంటనే ఇక్కడికి తీసుకొని రండి.

**కథకుడు :** దానియేలు 3:14–23 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత "ఆ ముగ్గురు యువకులతో నెబుకద్నెజరు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**రాజు :** మీరెందుకు నా ప్రతిమకు నమస్కరించడంలేదు?

**షెద్రక్ :** ఆకాశం వైపు చూపిస్తూ "మేం కేవలం నిజమైన సత్యదేవున్ని మాత్రమే ఆరాధిస్తాం".

**మెషక్ :** ఆ సర్వశక్తిమంతుడు మమ్మల్ని రక్షించగలడు.

**అబెద్నగో :** ఒకవేళ నీవు మమ్మల్ని అగ్నిగుండంలో వేయడానికి దేవుడనుమతించినా మేం నీ ప్రతిమకు నమస్కరించం"

**రాజు :** (కోపంతో గట్టిగా) "సైనికులారా అగ్నిగుండాన్ని ఏడురెట్లు వేడిగా చేయండి. వీరిని ఆ మంటల్లో పడేయండి.

**సైనికులు :** ఈ ముగ్గురిని కట్టేసి ఒక మూలలోకి తోసేయాలి (అగ్నిగుండంలో వేసినట్టుగా) వెంటనే బాధతో గట్టిగా అరుస్తూ ఈటెలను పడేసి చనిపోయినట్టుగా అక్కడ పడిపోవాలి.

**కథకుడు :** 24–30 వచనాల ఆధారంగా కథలోని మూడవ భాగం చెప్పాలి. తర్వాత "రాజైన నెబుకద్నెజరు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**రాజు :** అగ్నిగుండం వైపు చూస్తూ "మనం అగ్నిగుండంలో ముగ్గురిని వేశాం కదా మరి నాకు నలుగురు కనబడుతున్నారు. ఆ నాల్గవ వ్యక్తి దేవకుమారునివలె ఉన్నాడు. షద్రక్, మెషక్, అబెద్నెగోలారా బయటకు రండి!

**ముఖ్య అధికారి** : చూడండి! వారి దగ్గర అగ్ని వాసన గాని, పొగవాసనగాని లేదు. వారి వస్త్రాలు కాలిపోలేదు.

**రాజు :** షద్రక్, మెషక్, అబెద్నెగో లారా, అన్ని దేవతలకన్నా మీ దేవుడు శక్తిమంతుడని నేనిప్పుడు తెలుసుకొన్నాను.

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్లయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దల నగడవచ్చు.



మంటలలో నిలబడిన నలుగురు వ్యక్తుల పటాన్ని గీయండి. పిల్లలు దాన్ని చూస్తూ వారు కూడా గీచేలా చూడండి. ఆ తర్వాత ఆరాధన సమయంలో వారు ఆ పటాలను పెద్దలకు చూపించాలి మరియు శ్రమలలో దేవుడు మనకు ఎలా సహాయపడతాడో వివరించాలి.

దేవుని బిడ్డలు శ్రమలననుభవించిన ఇతర సందర్భాలను లేదా ఉదాహరణలను చెప్పమని పిల్లలను ప్రోత్సహించండి దేవుడు తన బిడ్డలను కాపాడిన విషయాలను కూడ వారికి చెప్పండి.

చిన్న పిల్లలయితే యాకోబు 1:2ను పెద్దపిల్లలు యాకోబు1:2–4 వరకు కంఠస్థం చేయాలి.

**కవిత :** కీర్తన 138:4–7 వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున నలుగురు పిల్లలు చెప్పాలి.

పెద్దపిల్లలు ఈ వారపు ముఖ్యాంశం మీద కవితలను, పాటలను వ్రాయాలి.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా! ఆ ముగ్గురు ఇశ్రాయేలీయుల వంటి ధైర్యం మరియు విశ్వాసం మాకు అన్ని సందర్భాలలో ఉండదు. మాకు శ్రమలు, కష్టాలు ఎదురైనప్పుడు నిన్ను నమ్మడానికి నీ యందు విశ్వాసముంచడానికి సహాయంచేయి. నీవు మమ్మల్ని రక్షించగల సమర్థుడవు. అయినా ఒకవేళ నీ కొరకు శ్రమపడవల్సివస్తే నీ పట్ల ఎల్లప్పుడూ నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాం. ఎందుకంటే నీవు ఎల్లప్పుడూ మాతో ఉంటావు గనుక."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net